## 281 వ అధ్యాయం

## ٢٨١ - بَابُ النَّهْيِ عَنْ تَنَاجِي اثْنَيْنِ دُونَ الثَّالِثِ بِغَيْرِ إِذْنِهِ إِلاَّ لِحَاجَةٍ، وَهُوَ أَنْ يَتَحَدَّثَا سِرًّا بِحَيْثُ لاَ يَسْمَعُهُمَا، وَفِي مَعْنَاهُ مَا إِذَا تَحَدَّثَ اثْنَانِ بِلِسَانٍ لاَ يَفْهَمُهُ

## మూడో వ్యక్తి అనుమతి లేకుండా ఇద్దరు వ్యక్తులు రహస్య విషయాలు మాట్లాడుకోరాదు. అయితే అవసర పరిస్థితుల్లో మాత్రం ఈ విధంగా మూడోవ్యక్తికి వినపడకుండా రహస్యాలు చెప్పుకోవచ్చు. ఇద్దరు వ్యక్తులు మూడోవ్యక్తికి అర్థంకాని భాషలో మాట్లాడుకోవటం కూడా ఈ భావంలోకి వస్తుంది

قالَ اللهُ تَعالى: ﴿إِنَّمَا النَّجْوَىٰ مِنَ الشَّيْطَانِ﴾ [المجادلة: ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "రహస్యమంతనాలు జరపటం షైతాన్ చేష్ట." *(ముజాదలహ్ : 10)*

### ముఖ్యాంశాలు

కొంతమంది కలిసి ఉన్నప్పుడుగాని ప్రయాణంలో ఉన్నప్పుడుగాని ఇతరులందరినీ వదలిపెట్టి కేవలం ఇద్దరే ఇద్దరు ఒక ప్రక్కకు వెళ్ళి గుసగుసలాడుకోవటం, రహస్యాలు చెప్పుకోవటాన్ని అరబీలో 'నజ్వా' అని అంటారు. ఇలా చేయరాదు. దీనివల్ల ఇతరుల మనసుకు బాధ కలగవచ్చు. వారిలో దురనుమానాలు రేకెత్తవచ్చు.

١٦٠٠ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذا كَانُوا ثَلاثَةً، فَلاَ يَتَنَاجَى اثْنَانِ دُونَ الثَّالِثِ» متفقٌ عليه.

1600. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ముగ్గురు ఒకచోట ఉన్నప్పుడు మూడోవ్యక్తిని వదలిపెట్టి మిగతా ఇద్దరూ రహస్యాలు మాట్లాడుకోరాదు. (బుఖారీ-ముస్లిం)

ఈ హదీసుని అబూదావూద్ కూడా పేర్కొన్నారు. అందులో అబూ సాలిహ్ (ఉల్లేఖకుడు) అదనంగా ఇలా అన్న

وَرواه أَبُـو داود وَزَادَ: قَـالَ أَبُـو صَالِح: قُلْتُ لابْنِ عُمَرَ: فأَرْبَعَةً؟ قَالَ: لَا يَضُرُّكَ. ورواه مالكٌ في «المُوَطَّأ»: عَنْ عَبْدِ اللهِ بْنِ دِينَارٍ قَالَ: كُنْتُ أَنَا وَابْنُ عُمَرَ عِنْدَ دَارِ خالِدِ بْنِ عُقْبَةَ الَّتِي في السُّوقِ، فَجَاءَ رَجُلٌ يُرِيدُ أَنْ يُنَاجِيَهُ، وَلَيْسَ مَعَ ابْنِ عُمَرَ أَحَدٌ غَيْري، فَدَعَا ابْنُ عُمَرَ رَجُلاً آخَرَ حَتَّى كُنَّا أَرْبَعَةً، فَقَالَ لِي وَللرَّجُلِ الثَّالِثِ الَّذي دَعَا: اسْتَأخِرَا شَيْئاً، فَـإِنِّـي سَمِعْـتُ رَسُـولَ اللهِ ﷺ يَقُـولُ: «لَا يَتَنَاجَى اثْنَانِ دُونَ وَاحِدٍ».

ట్లుంది: నేను ఇబ్నె ఉమర్ (రజి)గారిని "మరి నలుగురు ఉంటేనో?" అని అడిగాను. అందుకాయన "అలా గయితే ఫర్వాలేదు" అని అన్నారు.

మాలిక్ దీనిని అబ్దుల్లాహ్ బిన్ దీనార్ నుండి గ్రహించి తన గ్రంథం 'ముఅత్తా'లో పేర్కొన్నారు. అందులో అబ్దుల్లాహ్ బిన్ దీనార్ ఇలా అంటు న్నారు: ఇబ్నె ఉమర్, నేను ఇద్దరం ఖాలిద్ బిన్ ఉఖ్బా ఇంటి దగ్గర ఉన్నాం. ఆయనిల్లు బజార్లో ఉంది. అంతలో ఒకతను వచ్చాడు. అతను ఇబ్నె ఉమర్‌తో ఏదో రహస్య విషయం మాట్లాడాలనుకుంటున్నాడు. ఇబ్నె ఉమర్ వెంట నేను తప్ప మరెవరూ లేరు. అప్పుడు ఇబ్నె ఉమర్ ఇంకో వ్యక్తిని పిలిచారు. అతనితో కలిపి మేం నలుగురం అయ్యాం. ఆ తర్వాత ఆయన నన్నూ, ఆ పిలవబడిన వ్యక్తినీ కాస్త వెనక్కి వెళ్ళమని చెప్తూ, "(ఏమీ అనుకోకండి) ఒకణ్ణి ఒంటరిగా వదిలేసి మిగతా ఇద్దరు రహస్యాలు మాట్లాడు కోరాదని దైవప్రవక్త (సల్లం) చెబు తుండగా నేను విన్నాను. (అందుకే ఇలా చేయవలసి వచ్చింది)" అని అన్నారు.

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో కొన్ని సభా మర్యాదలు వివరించబడ్డాయి. ఇబ్నె ఉమర్ (రజి) తనతో

ఒంటరిగా మాట్లాడదలచుకున్న వ్యక్తి మాటలు వినటం కోసం తమ దగ్గరకు నాల్గో వ్యక్తిని పిలిచారు. ఆ తర్వాత తమ రహస్య విషయం ఆ మిగతా ఇద్దరికి వినపడకుండా ఉండటం కోసం వారిని కాస్త వెనక్కి వెళ్ళమన్నారు. దీనిద్వారా తెలిసేదేమంటే ఒకరికంటే ఎక్కువమంది సమక్షంలో ఇద్దరు వ్యక్తులు వేరుగా రహస్య విషయాలు మాట్లాడుకోవచ్చు. అయితే నలుగురు ఒకచోట ఉన్నప్పుడు ఒకడ్ని ఒంటరిగా వదిలేసి మిగతా ముగ్గురు రహస్యాలు మాట్లాడుకోవటం కూడా తగదు. ఇంకో విషయమేమిటంటే ధర్మ సమ్మతమైన విషయాలే రహస్యంగా మాట్లాడుకోవచ్చుగాని అధర్మ విషయాలు మాట్లాడుకోరాదు. ఆ సమయంలో మూడో వ్యక్తి ఉన్నా లేకపోయినా సరే. దివ్యఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "ఓ విశ్వాసులారా! మీరు గనక పరస్పరం రహస్య విషయాలు మాట్లాడుకుంటే, పాపమూ, దౌర్జన్యమూ దైవప్రవక్త (సల్లం) పట్ల అవిధేయతలకూ సంబంధించిన విషయాలు కాకుండా సత్యానికీ, దైవభీతికీ సంబంధించిన విషయాలు మాట్లాడుకోండి." (అల్ ముజాదలహ్)

١٦٠١ - وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إذا كُنْتُم ثَلاثَةً، فَلَا يَتَنَاجَى اثْنَانِ دُونَ الآخَرِ حَتَّى تَخْتَلِطُوا بِالنَّاسِ؛ مِنْ أَجْلِ أَنَّ ذٰلِكَ يُحْزِنُهُ» متفقٌ عليه.

1601. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు ముగ్గురున్నప్పుడు మూడోవాడ్ని వదలిపెట్టి మిగతా ఇద్దరు రహస్య విషయాలు మాట్లాడుకోకండి. ఈ వైఖరివల్ల ఆ మూడో వ్యక్తికి బాధ కలగవచ్చు. అయితే మీరు మరికొందరితో కలిసి పోతే అప్పుడు ఫర్వాలేదు.

*(బుఖారీ-ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఆ విధంగా రహస్య మంతనాలు జరుపుకోరాదని చెప్పటానికి కారణమేమిటో ఈ హదీసులో వివరించబడింది. ఆ వైఖరి వల్ల మూడోవ్యక్తికి బాధ కలుగుతుంది. ఒక విశ్వాసిని బాధపెట్టటం చాలా పెద్దపాపం. ఆ విధంగా చూస్తే ఇలాంటి రహస్య మంతనాలు దాదాపు నిషిద్ధ విషయాల క్రిందికి వస్తాయి. ఒకవేళ ఆ ముగ్గురు గనక మరికొందరితో కలిసిపోతే అప్పుడు ఆ ఇద్దరు తమకు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుకోవచ్చు.